ప్రజాశక్తి
ఆదివారం 09 మార్చి 2025
5
కర్నూలు






మహిళా డాక్టర్‌కు జ్ఞాపికను అందజేస్తున్న కమాండెంట్ దీపికా పాటిల్

మహిళల ప్రగతే.. సమాజాభివృద్ధి

- బాల్యవివాహాల నియంత్రణలో భాగస్వామ్యం కావాలి
- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా
- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. జిల్లాలో బాల్యవివాహాల నియంత్రణకు సాగుతున్న కార్యక్రమంలో మహిళలు కూడా భాగస్వామ్యం కావాలని కోరారు. శనివారం నగరంలోని ఎంఆర్‌సి కన్వెన్షన్ హాలులో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య, ఎమ్మెల్యే విరుపాక్షి,వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పొదుపు ఉద్యమం వల్ల మహిళల్లో చైతన్యం వెల్లివిరిసిందని పేర్కొన్నారు. నేడు పొదుపు సంఘాల వద్ద ఉన్న డిపాజిట్లు కలిపితే ఒక బ్యాంక్ సరిపోదని ప్రశంసించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల ద్వారా మహిళలకు చేయూత అందిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా సెర్ప్ నుండి బ్యాంక్ లింకేజ్ ద్వారా రూ.100 కోట్లు, మెప్మా నుండి రూ.34 కోట్లు అందిస్తామన్నారు. నిన్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా ఎంఎస్‌ఎంఇ ప్రోగ్రాం కింద రూ. 55 కోట్ల రుణాలను అందించామన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు గతంలో లక్షాధికారి కావాలన్న లక్ష్యంతో పని చేసే వారని, ఇప్పుడు ఆ లక్ష్యం కోటీశ్వరురాలుగా ఎదిగేలా ఉండాలన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉత్పత్తులు అద్భుతంగా ఉన్నాయన్నారు. కర్నూలు ఎంపీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళల పట్ల చిత్తశుద్ధితో వుందన్నారు. ఎన్నడూ లేని విధంగా, జిల్లాలో, బిసి వెల్ఫేర్, ఎస్‌సి వెల్ఫేర్ తదితర శాఖల ద్వారా మహిళలకు రూ.150 కోట్లతో చేయూత అందిస్తున్నారు. మహిళలందరూ చైతన్యవంతులై, తమ పిల్లలను కూడా బాగా చదివించి కుటుంబాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే విరూపాక్షి మాట్లాడుతూ మహిళలందరూ అన్ని రంగాల్లోనూ విజయం సాధిస్తున్నారన్నారు. కుటుంబ బాధ్యతల్లో కూడా మహిళలు కీలక పాత్ర పోషిస్తారన్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కూడా మహిళల హక్కులు, అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందన్నారు. మహిళల కోసం దీపం 2 పథకంతో పాటు, వివిధ పథకాల ద్వారా రుణాలను మంజూరు చేస్తున్నామన్నారు. వీటిని సద్వినియోగం చేసుకుని మహిళలు అభివృద్ధి చెందాలని కోరారు.. అనంతరం పలువురు మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రేణుకా శిద్దారెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ సంజమ్మ, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ ధరూర్ జేమ్స్, కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, డిఆర్ఒ సి.వెంకటనారాయణమ్మ, ఐసిడిఎస్ పిడి నిర్మల, మెప్మా పిడి శివనాగలీల, డిఆర్‌డిఎ పిడి రమణా రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి అరుణ, కర్నూలు మునిసిపల్ కమిషనర్ రవీంద్రబాబు, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి దీప్తి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి జయమ్మ, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి తులసీదేవి, మైనార్టీ కార్పొరేషన్ అధికారి సబిహా పర్వీనా, రెసిడెన్షియల్ పాఠశాలల జిల్లా కో ఆర్డినేటర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

బిఇడి కళాశాలలో : ఐఎఎస్‌ఇ కళాశాలలోఅంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఉన్నత అధ్యయన విద్యాసంస్థ బిఎడ్ కళాశాల లో నిర్వహించారు. నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం సహకారంతో సదస్సు నిర్వహించారు. సదస్సుకు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మధుసూదన్ అధ్యక్షత వహించారు. స్ఫూర్తిదాయక మహిళలు సావిత్రి పూలే, దుర్గాబాయి దేశ్ ముఖ్, సరోజినీ నాయుడు చిత్రపటాలకు పూలమాలల తో నివాళులర్పించారు. అలంకరించారు. అధ్యాపకులు డాక్టర్ దండ బోయిన పార్వతి డాక్టర్, శరత్ పక్కీరయ్య, విజయ, డాక్టర్ నబి రసూల్ పాల్గొన్నారు.

ప్రభుత్వ వొకేషనల్ కళాశాలలో : అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు కర్నూలు, బి-క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల లో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.నాగస్వామి నాయక్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కళాశాలలోని మహిళా సిబ్బంది ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ జబీన్ అక్తర్, సుజాత, లక్ష్మి, , శ్రావణి, జెసింత, లావణ్య , మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మహిళలను సన్మానిస్తున్న ఎంపీ నాగరాజు, కలెక్టర్ రంజిత్ బాషా, జెసి నవ్య

ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు అవసరం

- ఎస్‌పి విక్రాంత్ పాటిల్
- ఎపిఎస్‌పి 2వ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్
- పోలీసు కుటుంబాలకు మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-కర్నూలు క్రైం

మహిళల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, మహిళలు, బాలికల భద్రతే ధ్యేయమని జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్, 2 వ బెటాలియన్ ఎపిఎస్‌పి కమాండెంట్ దీపికా పాటిల్ లు శనివారం తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్భంగా కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో కర్నూలు అమీలియో హాస్పిటల్, కర్నూలు ఒమేగా హాస్పిటల్స్ డాక్టర్ల ఆధ్వర్యంలో పోలీసు కుటుంబాల మహిళల కోసం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఎస్‌పివిక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. స్పెషలిస్టు డాక్టర్ల చే ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. వివిధ రంగాల్లో మహిళా సాధికారతను పెంపొందించా లన్నారు. వారి కషిని అభినందించాలన్నారు. లింగ సమానత్వం పై ప్రజల్లో అవగాహన కల్పించడమే మహిళా దినోత్సవ ముఖ్య ఉద్దేశమన్నారు. ఎపిఎస్‌పి 2వ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్ మాట్లాడుతూ... మహిళలు భర్త, పిల్లల గురించే ఎప్పుడూ ఆలోచిస్తారే కానీ మహిళలు ఎప్పుడూ తమ ఆరోగ్యం గురించి ఆలోచించరన్నా రు. ఏదైనా అత్యవసరమైతే తప్ప హాస్పిటల్ కు వెళ్లరన్నారు. మహిళలు సరైన అవగాహన లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఆరోగ్య సమస్యలుంటే ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్య పరీక్షలు చేయించుకుని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మన కోసం, మన ఆరోగ్యం కోసం రోజూ కొద్ది సేపు సమయం కేటాయించి నడక, యోగా వంటివి చేయాలన్నారు. ఎస్‌పి, కమాండెంట్ కలిసి కర్నూలు అమీలియో, కర్నూలు నందికొట్కూరు రోడ్డులో ఉన్న ఒమేగా క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్లను శాలువతో సన్మానించి, మెమెంటోలు అందజేశారు. 2 డిఇకో, ఇసిజి, బిపి, షుగర్, హెచ్‌బి, కంటీ పరీక్షలను అమిలీయో హాస్పిటల్ డాక్టర్లు నిర్వహించారు. పాప్‌స్మియర్, మమోగ్రఫీ, బిపి, షుగర్ పరీక్షలను ఒమెగా హాస్పిటల్ డాక్టర్లు నిర్వహించారు. మొత్తం 324 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మెడిసిన్‌ను పంపిణీ చేశారు. అడిషనల్ ఎస్‌పి అడ్మిన్ హుస్సేన్‌పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్‌పి కృష్ణమోహన్, కర్నూలు అమీలియో హాస్పిటల్ డాక్టర్లు లక్ష్మి ప్రసాద్, శృతి, రేవతి, విజయలక్ష్మీ, విష్ణుచంద్రిక, మునీరా బేగం, పవన్ తేజ ఒమెగా హాస్పిటల్ డాక్టర్లు ఆదిత్య, శిల్ప, మార్కెటింగ్ టీం షేక్షావళి, రంజిత్ కుమార్, పోలీసు వేల్ఫేర్ యూనిట్ హాస్పిటల్ డాక్టర్ ఆర్. స్రవంతి, డిఎస్‌పిలు శ్రీనివాసాచారి, బాబు ప్రసాద్, ట్రైనీ డిఎస్‌పి ఉషశ్రీ, బాషా, భాస్కర్‌రావు , ప్రసాద్, సిఐలు, ఆర్‌ఐలు, ఆర్‌ఎస్‌ఐలు, మహిళా పోలీసులు, మహిళా హోంగార్డులు పోలీసు కుటుంబాల మహిళలు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో జిల్లాకు తీవ్ర అన్యాయం

- ప్రజాచైతన్యం యాత్రలో ప్రజలు పాల్గొనాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్

ప్రజాశక్తి-పత్తికొండ

రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన జిల్లా కర్నూలు కు కేంద్ర బడ్జెట్ లో నిధులు కేటాయించడంలో తీవ్రంగా అన్యాయం జరిగిందని, బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిర్వహించే ప్రజాచైతన్య యాత్రలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాల సిపిఎం జిల్లా కార్యదర్శి డి. గౌస్ దేశాయ్ కోరారు. శనివారం పత్తికొండ ఈశ్వర్ రెడ్డి భవనంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు గోపాల్ అధ్యక్షతన మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథి గౌస్ దేశాయ్ మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టులు, వలస నివారణ కోసం నిధులు తీసుకురావడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విప్లవం చెందిందని అన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు మూడు సెంట్లు స్థలం కేటాయించి ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్త రేషన్‌కార్డు, కొత్త పెన్షన్ ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థులకు తల్లికి వందనం, ఫీజు రీయింబర్స్‌మెంట్, తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి, సిపిఎం మండల కమిటీ సభ్యులు రంగారెడ్డి ,దస్తగిరి, ఎస్‌ఎఫ్‌ఐ మండల కార్యదర్శి రంజిత్ రెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గౌస్‌దేశాయ్

'ఆయకట్టు'కు కన్నీరే..

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

హంద్రీనీవా ఆయకట్టుకు ఈ నెల 15 వరకే నీటిని ఇస్తామని అధికారులు ప్రకటించారు. దీంతో ఆయకట్టు రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. రాయలసీమలో కరువు నివారణ కోసం హంద్రీనీవా సుజల స్రవంతి ఎత్తిపోతల పథకం చేపట్టారు. కర్నూలు, అనంతపురం, చిత్తూరు, కడప జిల్లాల్లో 6.05 లక్షల ఎకరాలకు సాగునీరు, 35 లక్షల జనాభాకు తాగునీరు ఇవ్వాలన్నది ప్రధాన ఆశయం. ఇందులో భాగంగా శ్రీశైలం జలాశయం ఎగువన కర్నూలు జిల్లా నందికొట్కూరు మండలం మల్యాల నుంచి 40 టిఎంసిల కృష్ణా వరద జలాలు ఎత్తిపోయాలి. ఫేజ్-1 కింద మల్యాల నుంచి అనంతపురం జిల్లా జీడిపల్లి జలాశయం వరకు 216.30 కిలోమీటర్ల ప్రధాన కాలువ, 3,850 క్యూసెక్కులు ఎత్తిపోసేందుకు 8 పంపింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని నందికొట్కూరు నుంచి పత్తికొండ వరకూ పారుతున్న కాల్వల వెంట 27 వేల ఎకరాల్లో రైతులు పంటలను సాగు చేసుకుంటున్నారు. నందికొట్కూరు, వెల్దుర్తి, కృష్ణగిరి, డోన్, ప్యాపిలి, దేవనకొండ, మద్దికెర మండలాల రైతులు కాల్వ నీటి ఆధారంగా పంటలను చేశారు. పంట కాలువలు లేకపోవడంతో ప్రధాన కాలువలోకి పైపులు వేసి కిలో మీటర్ల మేర పొలాలకు నీటిని తీసుకెళ్తారు. ప్రస్తుతం ఆయకట్టులోని పంటలన్నీ చేతికందే దశలో ఉన్నాయి. ఈ నెలాఖరుకు వేరుశనగ, వచ్చే నెల ఆరంభంలో మిరప, ఉల్లి, వంకాయ తదితర పంటలు చేతికందుతాయి. ఈ తరుణంలో ఈ నెల 15 వరకే నీటిని అందిస్తామని ప్రకటించడంతో నీటి తడి అందకపోతే తీవ్రంగా నష్టపోతామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హంద్రీనీవా కాల్వకు గతేడాది ఆగస్టు నుంచి ఇప్పటి వరకూ 28.830 టిఎంసిల నీటిని సరఫరా చేసినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ నెల 15 నాటికి మరో 1.770 టిఎంసిల నీటిని అందిస్తామని తెలిపారు. ఆ తరువాత నీటిని అందించలేమని చెబుతున్నారు. ఉన్నతాధికారులు దీనిపై స్పందించి హంద్రీనీవా ఆయకట్టుకు నీరిచ్చి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉంది.

అందని కందిపప్పు : కర్నూలు జిల్లాలో 1,228 రేషన్ షాపులు ఉండగా వాటి పరిధిలో 6,76,209 రేషన్ కార్డులు ఉన్నాయి. నంద్యాల జిల్లాలో 5,41,804 రేషన్‌కార్డులు ఉన్నాయి. వాటికి నెలనెలా బియ్యం, కందిపప్పు, పంచదార పంపిణీ చేయాల్సి ఉంది. నాలుగు నెలలుగా కందిపప్పు కేటాయించడం లేదు. ఒక్కో కార్డుకు కిలో కందిపప్పు ఇవ్వాల్సి ఉంది. ఈ లెక్కన నెలకు కర్నూలు జిల్లాకు 676.209 మెట్రిక్ టన్నులు, నంద్యాల జిల్లాకు 541.804 మెట్రిక్ టన్నుల కందిపప్పు అవసరం ఉంది. జిల్లాలో కొన్ని నెలలుగా కందిపప్పు సరఫరా పూర్తిస్థాయిలో జరగడం లేదు. ఫిబ్రవరి నెలలో 30 శాతం కార్డులకు బఫర్ స్టాక్ నుంచి పంపిణీ చేశారు. మార్చి నెలలో అసలు ఎలాంటి కేటాయింపులు చేయలేదు. దీంతో జిల్లాలో ఒక్క లబ్ధిదారునికి కూడా కందిపప్పు ఇవ్వడం లేదు. కందిపప్పు పూర్తిగా నిలిపివేయడంతో పేదలు పప్పునీళ్లకు కూడా దూరమయ్యారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా లబ్ధిదారులకు సరఫరా చేయాల్సిన సరుకులను ప్రభుత్వం క్రమంగా తగ్గిస్తూ వస్తుంది. గతంలో టిడిపి ప్రభుత్వం క్రిస్మస్, సంక్రాంతి కానుక, రంజాన్ తోఫా అంటూ అవసరమైన సరుకులను రేషన్ షాపుల ద్వారా ఇచ్చేవారు. 2019లో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత బియ్యం మాత్రమే పూర్తిస్థాయిలో ఇచ్చారు. ప్రతి నెలా కందిపప్పు అరకొరగానే పంపిణీ చేశారు. పండుగ తోపాలకు ఫుల్‌స్టాప్ పెట్టారు. ఈ ఏడాది జూన్లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పౌరసరఫరాల శాఖపై నిర్వహించిన సమీక్ష సందర్భంగా అన్ని సరుకులను పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. కాని ప్రస్తుతం పరిస్థితి భిన్నంగా ఉంది. కనీసం కందిపప్పు కూడా సరఫరా చేయకపోవడంతో లబ్ధిదారుల్లో నిరాశే మిగిలింది.





మహిళలను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

మహిళలు అద్భుతాలు సృష్టిస్తారు

జిల్లా టిడిపి అధ్యక్షులు తిక్కారెడ్డి వెల్లడి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ఎక్కడ మహిళలు పూజింపబడుతారో అక్కడ దేవతలుంటారన్నది నగ్నసత్యమని కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి తెలిపారు. తెలుగుదేశంపార్టీ కర్నూలు జిల్లా కార్యాలయంలో పార్లమెంట్ తెలుగుమహిళ అధ్యక్షురాలు ఎస్. ముంతాజ్ అధ్యక్షతన నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలలో పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కెవి.సుబ్బారెడ్డి, కైప పద్మలతారెడ్డి, కప్పట్రాళ్ల బొజ్జమ్మ, బి. సంజీవలక్ష్మి మాట్లాడారు. మహిళలు భారీ కేక్‌ను కట్‌చేసి ఒకరికొకరు పంచుకొన్నారు. అనతరం పార్టీ నాయకులు విద్యాసంస్థల అధినేత కెవి. సుబ్బారెడ్డి మహిళలకు కుట్టుమిషన్లు, సైకిళ్లను అందజేశారు. నాయకులు మాట్లాడుతూ నేటి మహిళలు అన్ని విషయాలలోను పురుషులతో సమానంగా పోటిపడుతూ ముందుకు వెళ్తున్నారన్నారు. టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు మహిళల పట్ల గౌరవ భావంతో వారిని అన్ని విధాలుగా ప్రోత్సాహించారన్నారు. ఆస్తిలో సమాన హక్కును మహిళలు పొందేలా చేశారన్నారు. చంద్రబాబునాయుడు రాజకీయాలలో మహిళలను ప్రోత్సాహించడమేకాక అత్యున్నతమైన స్పీకర్ పదవికి ఎస్‌సి మహిళ కావలి ప్రతిభాభారతిని ఎంపికచేశారన్నారు. గాయత్రి, మల్లేశ్వరి, రాణి, జానకమ్మ, నాజీమ్ మొదలగు మహిళలతో పాటు పార్టీ నాయకులు పి. రామచంద్రనాయుడు. పి.హనుమంతరావుచౌదరి, కె.మహేష్ గౌడ్, కె.చంద్రకాంత్, బాలవెంకటేశ్వరరెడ్డి, సత్రం రామక్రిష్ణుడు, బేతం క్రిష్ణుడు, ఆర్. బాబురావు, యస్. షేక్షావలి, ఆదిత్యారెడ్డి, పాల్గొన్నారు.

నేటి నుంచి గోకారమయ్య దర్గా ఉరుసు

ప్రజాశక్తి-సి బెళగల్



నేటి నుంచి మండలంలోని బురాన్ దొడ్డిలో గోకారమయ్య తాత దర్గా ఉరుసు మహోత్సవాలు నిర్వహించ దర్గా నిర్వాహక పెద్దలు, గ్రామస్తులు పేర్కొన్నారు.నేడు గంధం కాగా సోమవారం ఉరుసు, మంగళవారం కిస్తీ ఉత్సవాలు ఉంటాయన్నారు. ప్రజలు అధిక పాల్గొనాలని దర్గా కమిటీ పెద్దలు కోరారు.

నేడు పలుకుదొడ్డిలో బడేషా ఖాద్రి ఉరుసు

మండలంలోనీ పలుకుదొడ్డిలో శనివారం బడేషాఖాద్రి ఉరుసు సందర్భంగా శనివారం గంధం వేడుకలు ఘనంగా జరిగాయి. నేడు ఉరుసు మహోత్సవం కాగా భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకోవాలని ముజావార్లు,దర్గా పెద్దలు కోరారు.

అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు

మహిళా దినోత్సవంలో మార్కెట్ యార్డు సెక్రెటరీ జయలక్ష్మి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, వారు అభివద్ధి చెందిన వాడే దేశం ప్రగతి సాధ్యమని మార్కెట్ యార్డ్ సెలక్షన్ గ్రేట్ సెక్రెటరీ ఆర్ .జయలక్ష్మి అన్నారు. శనివారం కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డులో శ్రామిక మహిళలకు ఆటల పోటీలతో ఉత్సాహపూరితంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు శ్రామిక మహిళా సంఘం సిఐటియు, ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆటల పోటీల అనంతరం సిఐటియు మార్కెట్ యార్డ్ యూనియన్ల గౌరవాధ్యక్షుడు టి.రాముడు అధ్యక్షతన మహిళా దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథి ఆర్ .జయలక్ష్మి, శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ పి.నిర్మల, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.అంజి బాబు మాట్లాడారు. దేశ జనాభాలో సగభాగంగా ఉన్న మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన నాడే దేశ ప్రగతి సాధ్యమని అన్నారు. మహిళా దినోత్సవం ఊరకే రాలేదని, వేలాదిమంది శ్రామిక మహిళా కార్మికుల పోరాట ఫలితంగా సాధించుకున్న హక్కు ఈ మహిళా దినోత్సవం అని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారిని మరింతగా ప్రోత్సహించి ఎదిగే విధంగా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉందని అన్నారు. మహిళలకు ఉన్న చట్టాలను చిత్తశుద్ధితో అమలు చేయాలని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డులో వేలాదిమంది మహిళా కార్మికులు పనిచేస్తున్నారని, వారందరికీ ఆరోగ్యపరమైన సౌకర్యం కల్పించేందుకు తమ శక్తి కొద్ది కషి చేస్తామని అన్నారు. మహిళలకు రక్షణ కల్పించడంలో హత్యలు, అత్యాచారాలు అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. ఐద్వా నాయకురాలు జె.కిరణ్మయి. సిఐటియు నగర అధ్యక్షులు ఆర్.నరసింహులు మాట్లాడుతూ మహిళలకు ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం చేసిన సూపర్ సిక్స్ పథకాల హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు నిర్వహించిన మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్ ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ఇచ్చారు. కమిషన్ ఏజెంట్ల నాయకులు కట్ట శేఖర్ ,భాస్కరయ్యా, ఐద్వా నాయకురాలు పిఎస్.సుజాత, బి.పద్మ, మార్కెట్ యార్డ్ యూనియన్ల నాయకులు ఎం .వెంకటేశ్వర్లు, ఎస్.మహ్మద్‌రఫీ, నాగరాజు, వెంకటస్వామి, నాగన్న, కేశవులు వెంకటేశ్వర్లు, రాము, వలి, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న మార్కెట్ యార్డు సెక్రెటరీ జయలక్ష్మి , తదితరులు

ప్రీ ప్రైమరీ విద్యతోనే పునాది

హారిజోన్స్ స్కూల్ వార్షికోత్సవంలో డిఇఒ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ప్రీ ప్రైమరీ దశలోనే విద్యార్థులకు విద్యపై బలమైన పునాది వేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.శామ్యూల్‌పాల్ అన్నారు. శనివారం నగరంలోని స్థానిక లలిత కళా సమితిలో హారిజోన్స్ ఇంటర్నేషనల్ ప్లే స్కూల్ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ ప్రదీప్ కుమార్, అకాడమిక్ డైరెక్టర్ పి.పావనిల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి శ్యాముల్ పాల్ , రవీంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకులు జి పుల్లయ్య పాల్గొన్నారు. డిఇఒ మాట్లాడుతూ ఒక విద్యార్థి భవిష్యత్తులో గొప్పగా ఎదగడానికి పునాది ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ అన్నారు. అలాంటి ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్‌లో గొప్ప శిక్షణను అందివ్వడం విద్యార్థులకు తల్లిదండ్రులు అందించే గొప్ప బహుమానం అన్నారు. ప్రతి తల్లి తండ్రి తమ పిల్లలు ఇంకా చిన్నపిల్లలే కదా అని భావిస్తూ నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. అలా కాకుండా ప్రీ ప్రైమరీ దశలోని విద్యార్థులకు గట్టి పునాదులు పడేలాగా కృషి చేయాలన్నారు. అటువంటి ప్రీ ప్రైమరీ విభాగంలో గొప్ప విద్యను అందిస్తున్నటువంటి పాఠశాల మన కర్నూలు నగరంలో హారిజోన్స్ స్కూల్ అని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కలిగిన విద్యార్థుల కోసం అనేక కార్పొరేట్ కంపెనీలు ,ప్రభుత్వ ఉద్యోగాలు ఎదురుచూస్తున్నాయన్నారు. అనంతరం జి.పుల్లయ్య మాట్లాడుతూ భవిష్యత్ ప్రణాళికలతో విద్యార్థులకు బోధనోపకరణాల సహాయం చేత విద్యను అందించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. హారిజోన్స్ స్కూల్‌లో తప్పక ఫాలో అవుతున్నామన్నారు. ఏ తల్లి తండ్రి అయినా తమ పిల్లలకు ఇచ్చే గొప్ప సంపద ఏమిటి అంటే అది తప్పక మంచి చదువే అన్నారు. మన కళ్ళ ఎదురుగా మన పిల్లలు ఎదుగుతూ ఉంటే పట్టరాని ఆనందం మనకు వస్తుందన్నారు. పాఠశాల కరస్పాండెంట్ పిబివి సుబ్బయ్య మాట్లాడుతూ హారిజోన్స్ ఇంటర్నేషనల్ ప్లేస్కూల్ ఏర్పాటు చేయడం కేవలం చిన్న పిల్లల బంగారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేశారన్నారు. ఈ సదవకాశాన్ని తల్లిదండ్రులు చక్కగా సద్వినియోగపరచుకొని మీ అమూల్య సలహాలను నిరంతరం మాకు అందించాలని విజ్ఞప్తి చేశారు. లలిత కళా సమితి అధ్యక్షులు పత్తి ఓబులయ్య అమూల్య సూచనలను విద్యార్థులకు తల్లిదండ్రులకు అందించారు. అనంతరం వివిధ విభాగాలలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. చివరిగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.



వార్షికోత్సవ సభలో మాట్లాడుతున్న డిఇఒ శామ్యూల్ పాల్



పుల్లారెడ్డి కాలేజీ మహిళా దినోత్సవంలో మాట్లాడుతున్న డాక్టర్ శంకర్‌శర్మ

మహిళల భాగస్వామ్యం అవసరం

మహిళా దినోత్సవంలో డాక్టర్ శంకర్‌శర్మ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : ప్రతిరంగంలో మహిళల భాగస్వామ్యం అవసరమని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ శంకర్‌శర్మ అన్నారు. మహిళా దినోత్సవ వేడుకలు జి.పుల్లారెడ్డి డెంటల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో ఘనంగా నిర్వహించారు.మహిళల సాధన, వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధి పై అవగాహన పెంచేందుకు ప్రత్యేకమైన సందర్భంగా ఏర్పాటు చేశామన్నారు. ముఖ్య అతిథిగా ప్రముఖ పాల్గొన్న గ్యాస్ట్రో ఎంట్రోలాజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ మహిళల పోరాటాలు, సాధికారిత గురించి ప్రస్తావించారు. సమాజంలో మహిళలప్రాముఖ్యతను వివరించారు. మహిళలు ప్రతి రంగంలోనూ అందరికీ ప్రేరణ కలిగించే నాయకత్వాన్ని ప్రదర్శిస్తున్నారని, వారి భాగస్వామ్యం సమాజానికి ఎంతో అవసరమన్నారు.మహిళా స్వశక్తికరణం ద్వారా సమాజం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. వైద్యవిద్య, పరిశోధన తదితర రంగాల్లో ప్రగతి సాధిస్తున్నారన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మురళీధర్ రెడ్డి, డాక్టర్ భారతి,డాక్టర్ నేహ,ఇతర విభాగాధిపతులు,విద్యార్థులు,వైద్యులు పాల్గొన్నారు.



పొదుపు సంఘాల సభ్యులకు సన్మానిస్తున్న అధికారులు

మహిళా సాధికారతకు కృషి

పొదుపు సంఘాల సభ్యులకు సన్మానం

ప్రజాశక్తి- కోడుమూరు రూరల్ : మహిళా సాధికారతకు కృషి చేయడం,వారి కృషిని అభినందించడం మహిళా దినోత్సవం ప్రత్యేకత అని ఎపిఎం సుబ్బయ్య అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కోడుమూరు స్త్రీశక్తి భవన్‌లో ఎపిఎం సుబ్బయ్య ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎపిఎం సుబ్బయ్య మాట్లాడుతూ వివిధ రంగాల్లో మహిళా సాధికారతను పెంపొందించడం వారి కృషిని అభినందించడంతోపాటు లింగ సమానత్వంపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈరోజు ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. మహిళా దినోత్సవం అనేది ఒక వేడుక కంటే ఎక్కువ ప్రతి మహిళలో దాగి ఉన్న శక్తి సామర్థ్యాలు ఎక్కువని, స్త్రీలు సంకల్ప బలంతో ఏదైనా సాధించగలరని అన్నారు. ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని అక్షరజ్ఞానం పెంపొందించుకోవడానికి ప్రభుత్వం వారు ఉల్లాస్ కార్యక్రమాన్ని అమలు పరుస్తున్నారని అన్నారు. 8 మంది మహిళా మణులను శాలువాలు, పూలదండలతో సత్కరించారు. సిసిలు వెంకటస్వామి, మద్దిలేటి,ఎఒలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రాజీమార్గంలోనే కేసుల పరిష్కారం

- జిల్లా అదనపు జడ్జి సుధ

ప్రజాశక్తి - ఆదోని


మాట్లాడుతున్న సుధ

రాజీమార్గంలోనే కేసులను పరిష్కరించుకుని ప్రయోజనం పొందాలని జిల్లా అదనపు జడ్జి పిజె.సుధా తెలిపారు. శనివారం కోర్టు ఆవరణలో మెగా లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసులకు సత్వరమే పరిష్కార మార్గం చూపేందుకు నిర్వహిస్తున్నామన్నారు. వివిధ రకాల కేసులను ఇరువురి సమక్షంలోనే పరిష్కారం కావడం వల్ల మనసులో ఎలాంటి చెడు అభిప్రాయాలకూ తావు ఉండదని తెలిపారు. ఇక్కడ రాజీ అయిన కేసులు కోర్టు అప్పీల్‌కు వెళ్లేందుకు కూడా అవకాశం లేదని చెప్పారు. అనంతరం జిల్లా కోర్టు ఆవరణలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ... విద్య, సామాజిక పరంగా మహిళలు అభివృద్ధి చెందాలని తెలిపారు. సంస్కృతి, సంప్రదాయాలను మహిళలు గౌరవించాలని సీనియర్ సివిల్ జడ్జి యజ్ఞ నారాయణ తెలిపారు. న్యాయమూర్తులు సాయి లీల, అర్చన, సుభాష్, న్యాయవాదులు జిసి.రంగన్న, లోకేష్, వీరేష్ ఉన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు


గృహాలను పరిశీలిస్తున్న నాయకులు

పట్టణంలోని ఎన్‌టిఆర్ కాలనీలోని టిడ్కో గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి పి.గోవిందు, పట్టణ కమిటీ సభ్యులు రాముడు, లక్ష్మీ నరసయ్య, సురేష్, కృష్ణ, రమేష్ డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ కాలనీ టిడ్కో గృహాలను సిపిఎం నాయకులు ప్రజా చైతన్య యాత్రలో భాగంగా సమస్యలను అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎన్‌టిర్ కాలనీలో సుమారు 3 వేల టిడ్కో గృహాలను ప్రభుత్వం నిర్మించిందని, గతంలో వైసిపి ప్రభుత్వం, నేటి కూటమి టిడిపి ప్రభుత్వం కానీ లబ్ధిదారులకు ఇళ్లను కేటాయించడంలో అవకతవకలు జరిగాయని విమర్శించారు. ఒక్కో ఇంటిని ఇద్దరు లబ్ధిదారులకు కేటాయించడం వల్ల గొడవలు, సమస్యలు వచ్చాయని తెలిపారు. ప్రస్తుతం టిడ్కో గృహాల సముదాయాలకు విద్యుత్, తాగునీటి సౌకర్యం, రోడ్లు, డ్రెయినేజీ, మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం వల్ల లబ్ధిదారులు చేరటానికి సుముఖంగా లేరని చెప్పారు. 3 వేల ఇళ్లను నిర్మించగా కేవలం 30 మంది మాత్రమే జీవనం సాగించడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటి అవసరాల కోసం నిర్మించిన వాటర్ ట్యాంకు మధ్యలో ఆగిపోయిందని తెలిపారు. ఉస్మాన్ వలీ, లక్ష్మన్న, సుభాన్, శంకర్, నామాల రాముడు, లక్ష్మీ, చంద్రుడు, సుజాత, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

మహాధర్నాను జయప్రదం చేయండి

- వ్యకాస మండల అధ్యక్షులు రంగనాథ్

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ఈనెల 12న విజయవాడలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని వ్యకాస మండల అధ్యక్షులు జి.రంగనాథ్, మండల నాయకులు పాండురంగ, గోవిందు, కర్ణ కోరారు. శనివారం మండలంలోని పాండవగల్లు, కొత్తూరు, పెసలబండ గ్రామాల్లో ఉపాధి పని ప్రదేశాలకు వెళ్లి కూలీలతో మాట్లాడారు. ఉపాధి హామీ చట్టంలో పనిచేస్తున్న కూలీలకు మండలంలో సుమారు రెండు నెలలుగా వేతనాలు రావడం లేదని, చట్ట ప్రకారం 15 రోజులకు చెల్లించాల్సి ఉందని తెలిపారు. తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - కోసిగి

అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకుని మండలంలోని చిర్తనకల్ గ్రామానికి చెందిన రామాంజనేయులును అదుపులోకి తీసుకున్నామని ఎక్సైజ్ సిఐ భార్గవరెడ్డి తెలిపారు. శనివారం సమాచారం మేరకు ఎస్ఐ కార్తీక్ సాగర్, సిబ్బంది ఆధ్వర్యంలో దాడులు చేసి అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తిని అదుపులో తీసుకొని కేసు నమోదు చేశామన్నారు. ఈ దాడిలో 480 టెట్రా ప్యాకెట్లను, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు.

దేవరకు ఎమ్మెల్యే విరాళం

ప్రజాశక్తి - చిప్పగిరి



నియోజకవర్గంలోని నెరణికి గ్రామంలో జరుగుతున్న దేవర మహోత్సవానికి ఎమ్మెల్యే బి.విరుపాక్షి రూ.50 వేల విరాళం అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు శనివారం చిప్పగిరిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చి సహాయం చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ... గ్రామమంతా ఐకమత్యంగా దేవర మహోత్సవాన్ని నిర్వహించుకుంటున్న సందర్భంగా గ్రామంలో మంచి పంటలు పండాలని ఆకాంక్షించారు. రూ.50 వేలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.

మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలి

- ఎమ్మెల్యే బీవీ
- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు


ఎమ్మిగనూరులో మహిళా అధికారిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే బీవీ


ఆదోనిలో కేక్ కట్ చేస్తున్న ఛైర్మన్ శాంత


మంత్రాలయంలో మహిళలను సన్మానిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక కుర్ని కల్యాణ మండపంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వరరెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి రేఖ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా, అన్ని రంగాల్లోనూ ముందుండేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా నెరవేరుస్తామని చెప్పారు. అలాగే వైష్ణవి విద్యాసంస్థల ఆధ్వర్యంలో సోగనూరు రోడ్డులోని వైష్ణవి ఎంబిఎ కళాశాలలో వేడుకలు నిర్వహించారు. కళాశాల యజమాన్యం, సిబ్బంది అతిథులను సన్మానించారు. ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ శిల్ప, ప్రముఖ న్యాయవాది సత్య సిరి, వైష్ణవి విద్యా సంస్థల ఛైర్మన్ జీడి లింగప్ప, ఎంబిఎ కళాశాల ప్రిన్సిపల్ కుమారస్వామి పాల్గొన్నారు. **ఆదోని** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఛైర్మన్ శాంత, మున్సిపల్ కమిషనర్ కృష్ణలు భారీ కేక్‌ను కట్ చేశారు. అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, మెప్మా ఆఫీసర్ జిలాన్ బాష పాల్గొన్నారు. **గోనెగండ్ల** మేజర్ పంచాయతీ కార్యాలయం వద్ద మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అంగన్వాడీ, ఆశా, డ్వాక్రా, ఎఎన్ఎంలుగా వివిధ రంగాల్లో పనిచేస్తున్న మహిళలను ఘనంగా సన్మానించారు. డిపిఒ జె.భాస్కర్, ఎపి ఎస్ఐఎఆర్‌డి మాస్టర్ ట్రైనర్ నాగేశ్వరరావు, గిడ్డేష్, ఆదోని డిఎల్‌పిఒ నూర్జహాన్, గోనెగండ్ల సిఐ గంగాధర్ మాట్లాడారు. రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి జిల్లాకు ఒక గ్రామాన్ని ఎంపిక చేశారని, గోనెగండ్ల మేజర్ పంచాయతీ మహిళలు, బాలికల స్నేహపూర్వక పంచాయతీగా ఎంపికైందని హర్షం వ్యక్తం చేశారు. సర్పంచి హైమావతి, పంచాయతీ కార్యదర్శి సతీష్, సచివాలయ సిబ్బంది విరుపాక్షి, అనిల్, రంగస్వామి, సుభాన్, మలాంగ్ పాల్గొన్నారు. **మంత్రాలయం** మండలంలోని మాధవరం గ్రామంలోని టిడిపి ఇన్‌ఛార్జీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి స్వగృహంలో నాయకులు ఎన్.రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను సన్మానించారు. అనంతరం మహిళలకు శాలువా, పూలమాలలు వేసి కేకు కట్ చేసి సంబరాలతో ఒకరికొకరు తినిపించుకున్నారు. టిడిపి యువ నాయకులు ఎన్.రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. **దేవనకొండ** మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మారి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు భాగ్యమ్మ, ఎపిఎం నరసన్న కేక్ కట్ చేసి మహిళలకు పంచారు. స్వశక్తి వ్యవసాయంలో మహిళల పాత్ర అనే అంశంపై మారి సంస్థ ప్రతినిధులు వెంకట లలిత, ఇంతియాజ్‌లు అవగాహన కల్పించారు. స్వశక్తి వ్యవసాయ పద్ధతులు పాటించిన మహిళలను సన్మానించారు. అలాగే తెర్నేకల్లు గ్రామంలో ఆర్‌డిటి సంస్థ ఆధ్వర్యంలో సర్పంచి అరుణ్ కుమార్, కప్పట్రాళ్ల గ్రామంలో సేవ్ ట్రీస్ ప్రతినిధి నారాయణ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. **చిప్పగిరిలో** మహిళా దినోత్సవ వేడుకలను సర్పంచి దాసరి గోవిందరాజులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ చేపట్టారు. అనంతరం సర్పంచి గోవిందరాజులు మాట్లాడారు. ఇంట్లో కొడుకు మాదిరిగా కూతురిని కూడా సమానంగా పెంచాలని, చదువులోను ఇరువురికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. నేమకల్లు సచివాలయంలో సచివాలయ, అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవం విశిష్టతను మహిళలకు తెలిపి ఘనంగా నిర్వహించారు. ఐకెపి సిబ్బంది పెద్దన్న, పుల్లయ్య, ఎఎన్ఎం సువర్ణ, వెల్ఫేర్ అసిస్టెంట్ రాజేశ్వరి, అంగన్వాడీలు బాలరంగమ్మ, పార్వతి, ఆశాలు రాధమ్మ, ఈరమ్మ, కవిత పాల్గొన్నారు. **నందవరం** మండలంలోని ముగతి గ్రామంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. సర్పంచి విరుపాక్షిరెడ్డి మాట్లాడారు. విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో మహిళలు పురుషులతో సమానంగా రాణించాలని కోరారు. దేశంలో మహిళలపై లింగ వివక్షత, లైంగిక దాడులు, గృహహింస లాంటి దురాచారాలు అక్కడక్కడ జరుగుతున్నాయని, వాటిని రూపుమాపడానికి మహిళలందరూ ఐకమత్యంతో నడుంబిగించాలని తెలిపారు. ఇఒఆర్‌డి సందీప్ మాట్లాడారు. ప్రతి మహిళా చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండడం వల్ల తనను తాను సులభంగా రక్షించుకోవచ్చని తెలిపారు. ముగతి పంచాయతీ కార్యదర్శి రవి మాట్లాడుతూ... ఆడపిల్లలను పెంచే విధానంలో తల్లిదండ్రులు లింగ వివక్షత చూపకుండా స్వేచ్ఛ, సమానత్వం కల్పించాలని తెలిపారు. పొదుపు మహిళలు, మండల సమైక్య మాజీ అధ్యక్షులు సువర్ణ, గ్రామ సచివాలయ అధికారులు కెపి.నాగరాజు, మహిళా పోలీసు గిరిజ, విఒఎలు దస్తగిరి, వెంకట్రామిరెడ్డి, మంగమ్మ, మల్లమ్మ, సిపిఐ నాయకులు సోమేష్ రెడ్డి పాల్గొన్నారు. **కోసిగి** పంచాయతీ కార్యాలయంలో అంగన్వాడీల సమావేశం నిర్వహించారు. మేజర్ పంచాయతీ సర్పంచి అయ్యమ్మ మాట్లాడారు. మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం అంగన్వాడీలు సర్పంచి అయ్యమ్మను శాలువా, పూలమాలతో సన్మానించారు. **కౌతాళం**లోని ప్రతిభ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో, పంచాయతీ కార్యాలయంలో సర్పంచి పాల్ దినకరన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ప్రతిభ హైస్కూల్లో ఝాన్సీ లక్ష్మీబాయి, మదర్ థెరిస్సా, ఇందిరాగాంధీ చిత్రపటాలను పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారిని ఆదర్శంగా తీసుకొని అన్ని రంగాల్లోనూ రాణించాలని కరస్పాండెంట్ సయ్యద్ దూద్ బాష, ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వరి తెలిపారు. పంచాయతీలో సర్పంచి పాల్ దినకరన్, పంచాయతీ కార్యదర్శి శివప్ప మాట్లాడుతూ... మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కేక్ కట్ చేసి పిల్లలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.


నందవరంలో


చిప్పగిరిలో...


దేవనకొండలో...


కోసిగిలో...


గోనెగండ్లలో


కౌతాళం ప్రతిభ స్కూల్లో


కౌతాళం పంచాయతీలో...


ఎమ్మిగనూరు వైష్ణవి కళాశాలలో

కాటికాపరుల సమస్యలు పరిష్కరించాలి

- ఎస్‌జికెఎస్ రాష్ట్ర నాయకులు ఆనంద్ బాబు

ప్రజాశక్తి - గోనెగండ్ల

శ్మశానంలో గుంతలు తీసి పూడ్చే, కాల్చే కాటికాపరుల సమస్యల పరిష్కారానికి ఈనెల 11న విజయవాడలో జరిగే మహా ధర్నాకు తరలి రావాలని సంఘం రాష్ట్ర నాయకులు ఎమ్‌డి.ఆనంద్ బాబు కోరారు. శనివారం ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి బి.కరుణాకర్‌తో కలిసి గోనెగండ్లలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యేలు అసెంబ్లీలో చర్చించి కాటికాపరుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సమాజం కూడా తోడుగా నిలవాలన్నారు. శ్మశానంలో వృత్తిని నిర్వహించే కాటికాపురలంతా ఈనెల 11న విజయవాడలో జరిగే మహాధర్నాకు తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. మండల నాయకులు మల్లికార్జున, శంకర్, తిమ్మప్ప, తాయప్ప పాల్గొన్నారు. **ఆదోని**లో గోడపత్రికను విడుదల చేశారు. కాటికాపరుల సంఘం జిల్లా అధ్యక్షులు తిక్కప్ప, పట్టణ కార్యదర్శి యువరాజు మాట్లాడారు. ఈనెల 11న విజయవాడలో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయలని కోరారు. పట్టణ నాయకులు లక్ష్మన్న, శివరాము, జయరాం, నాగేంద్ర, చిన్న కేశవ పాల్గొన్నారు.


గోనెగండ్లలో కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

ప్రజలు సహకరిస్తే.. మరింత అభివృద్ధి..!

- శివారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత నకేష్ రెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం

ప్రజలు సహకరిస్తే అభివృద్ధి పనులను మరింత ముందుకు తీసుకెళ్తామని శివారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత నకేష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని బదినేహాల్ గ్రామంలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. గ్రామంలోని కటిగే వీధిలో డ్రెయినేజీ సమస్య పరిష్కారం కోసం మురుగు కాలువల నిర్మాణం కోసం కాలనీ ప్రజలతో మాట్లాడారు. గ్రామ పంచాయతీ ప్రభుత్వ వివిధ విధులతో పాటు తన సొంత నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని గ్రామంలో సిసి రోడ్లు వేసినట్లు చెప్పారు. రైతుల కోసం ఆయకట్టు రస్తాలు బాగు చేసినట్లు తెలిపారు. తాగునీటి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, ప్రజల సహకారం ఉంటే అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతాయని తెలిపారు. అనంతరం కాలనీ వాసులు ఆయనను శాలువా, పూలమాలతో సన్మానించారు. శివప్ప స్వామి, పురుషోత్తం, నజీర్, శివారెడ్డి యూత్, గ్రామస్తులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నకేష్ రెడ్డి

సృష్టికి మూలం స్త్రీ

- పరిమళ విద్యానికేతన్ ఏఓ ఈరన్న
- ప్రజాశక్తి స్నేహ సంచిక ఆవిష్కరణ

ప్రజాశక్తి - మంత్రాలయం

సృష్టికి మూలం స్త్రీ అని శ్రీపరిమళ విద్యానికేతన్ పాఠశాల ఎఒ, విశ్రాంత ఎంఇఒ కె.ఈరన్న తెలిపారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రజాశక్తి దినపత్రికలో 'స్నేహ' ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు, కరస్పాండెంట్, శ్రీమఠం మేనేజర్ సురేష్ కోనాపూర్ ఆదేశాల మేరకు ఆ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రావు, వనశ్రీ ఆధ్వర్యంలో స్త్రీల ప్రాముఖ్యతను, విశిష్టతను వివరించారు. ఇంటిని చక్కబెట్టడమే కాక ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రాణించి పురుషులతో సమానంగా అంతరిక్షంలోనూ ప్రయాణించి సాటి లేని వీర వనితగా అన్ని రంగాల్లో రాణిస్తున్న వారు ఎందరో ఉన్నారని కొనియాడారు. ప్రస్తుత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఒక సామాన్య గిరిజన కుటుంబంలో జన్మించి నేడు దేశ అత్యున్నత స్థానంలో ఉంటున్నారని తెలిపారు. ప్రజాశక్తి దినపత్రికలో 'స్నేహ' వార సంచికలో మహిళలు సాధించిన విజయాలను వివరించడం హర్షించదగ్గ విషయమని చెప్పారు. ప్రధానోపాధ్యాయులు వనశ్రీ, ఉపాధ్యాయులు నాగలక్ష్మి, తులసీబాయి, భారతి, పద్మావతి, సబిత, ప్రసూనా, మాబూనీ, రాధ, జ్యోతి, సావిత్రి, నాగవేణి, అరుంధతి, రేవతి, శ్వేత, సరస్వతిని అభినందించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులు హనుమేష్, ప్రహ్లాద, రాఘవేంద్ర, సిబ్బంది మధుసూదన్ రావు, వెంకటేష్ పాల్గొన్నారు. **ఆలూరు** ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్, ఎస్‌టియు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఎంఇఒ-2 చిరంజీవి మాట్లాడారు. మహిళలను అన్ని రంగాల్లో సమానంగా గుర్తిస్తేనే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మహిళలను చిన్న చూపు చూడకుండా వారికి ఇష్టమైన రంగాల్లో ప్రోత్సహించాలని చెప్పారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రజాశక్తి ప్రచురించిన సమతా ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. సుజాతమ్మ, జయమ్మ, నిర్మల రాణి, రామలింగమ్మ, అప్సర బాష, హేమలత, యుటిఎఫ్ నాయకులు ఖాసీం, రూపాలత, జి.సురేష్ బాబు, బి.రామాంజినేయులు, రంగస్వామి, ఎస్‌టియు బి.నాగరాజు, అశ్విని కుమార్, నాగరాజు, సూరి, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైనా, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఉమేష్ పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** పట్టణంలోని వీవర్స్ కాలనీ హైస్కూల్లో ప్రజాశక్తి ప్రత్యేక సంచిక 'సమతా స్నేహ'ను ప్రజాశక్తి జనరల్ మేనేజర్ టి.నరసింహ, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎన్.అలివేలు, యుటిఎఫ్ రాష్ట్ర పూర్వపు నాయకులు నాగమణి, మహిళా న్యాయవాది విమల ఆవిష్కరించారు. యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్.దావీద్, రాష్ట్ర కౌన్సిలర్ జె.ఎల్లప్ప, జిల్లా కార్యదర్శులు డి.కౌలన్న, జి.బాబు, ఎం.నరసింహులు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.రాజు, వై.రామాంజనేయులు, సీనియర్ నాయకులు నాగరాజు, ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శివలక్ష్మి, ప్రజాశక్తి విలేకరి వి.దేవేంద్ర మూర్తి పాల్గొన్నారు.


మంత్రాలయంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు


ఆలూరులో సంచికను ఆవిష్కరిస్తున్న ఎంఇఒ, ఉపాధ్యాయులు



ఎమ్మిగనూరులో ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు, మహిళలు, ప్రజాశక్తి సిబ్బంది

సమానత్వంతోనే సమాజాభివృద్ధి

- యుటిఎఫ్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు


మాట్లాడుతున్న ఐద్వా జిల్లా కార్యదర్శి అలివేలు


ఆలూరులో...

సమానత్వంతోనే సమాజాభివృద్ధి సాధ్యమని యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి ఎన్.నాగమణి, అడ్వకేట్ విమల, ఐద్వా జిల్లా కార్యదర్శి అలివేలు, అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి నాగలక్ష్మి తెలిపారు. శనివారం మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని వీవర్స్ కాలనీ ఉన్నత పాఠశాలలో జి.శ్రీదేవి అధ్యక్షతన మహిళా చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈఏడాది సమానత్వ పురోగతి చర్యలను వేగవంతం చేయడం కర్తవ్యంగా అందరమూ తీసుకోవాలని కోరారు. నేడు అనేక రంగాల్లో మహిళలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఉత్పత్తి రంగంలో భాగస్వామ్యంతో మహిళా సాధికారతను సాధించేందుకు అడుగులు ముందుకు వేస్తున్నారని చెప్పారు. యుటిఎఫ్ మహిళా నాయకులు బి.ఉమా, ఎంకె.విజయలక్ష్మి, సుశీలమ్మ, నాగస్వర్ణలత, అరవిందమ్మ, కళావతి, డి.జయమ్మ, కె.జయమ్మ, ఉమాదేవి, విక్టోరియ, భీమేశ్వరి, సువర్ణ, పద్మావతి, శివలక్ష్మి, శ్యామల పాల్గొన్నారు. **ఆలూరు** జ్యోతిబసు భవన్‌లో ఐద్వా, సిఐటియు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఐద్వా మండల అధ్యక్షులు రత్నమ్మ, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి.నారాయణ స్వామి, రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.హనుమంతు మాట్లాడారు. అలాగు డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శ్రీరాఘవేంద్ర కళాశాలలో మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థులు మహిళా దినోత్సవం నిర్వహించారు. గౌసియా బీ, రాధమ్మ, ఉమా, లక్ష్మి, చిట్టెమ్మ, స్వాతి, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైనా, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఉమేష్ పాల్గొన్నారు.

రజకులకు రక్షణ చట్టం తేవాలి

- రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గురుశేఖర్

ప్రజాశక్తి - ఆదోని

రజకులకు రక్షణ చట్టం తీసుకురావాలని, రజక వృత్తిదారుల సంఘం జిల్లా 6వ మహాసభలను జయప్రదం చేయాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సి.గురు శేఖర్ కోరారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రజక వృత్తిదారులకు ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని శాంత మల్లప్ప చెరువు దగ్గర తాయమ్మ అవ్వ దేవాలయంలో రజక వృత్తిదారుల సంఘం సమావేశం నిర్వహించారు. జిల్లా కమిటీ సభ్యులు సి.ఉరుకుందు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సి.గురుశేఖర్, రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు సి.ముక్కన్న, రజక ఉద్యోగుల సంఘం నాయకులు నాగరాజు, గోవిందప్ప, రజక సంఘం సీనియర్ నాయకులు హుస్సేన్ మాట్లాడారు. విశ్వకర్మ కౌశల్య యోజన పథకం కింద 2023లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగా ఎన్నికల కోడ్ వల్ల ప్రక్రియ ఆగిపోయిందని తెలిపారు. 2024 సెప్టెంబర్ నుంచి డిసెంబర్ వరకు జిల్లావ్యాప్తంగా సుమారు 20 వేల మంది లబ్ధిదారులు ప్రభుత్వ షరతులు ప్రకారం శిక్షణ తీసుకున్నారని చెప్పారు. రోజువారీ వేతనం రూ.500 ఇస్తామని చెప్పారని, నేటికీ 5 నెలలు కావస్తున్న ఎవరికీ వేతనం ఇవ్వలేదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రజక వృత్తిదారులు ఎదుర్కొంటున్న సామాజిక దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసుల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం సామాజిక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈనెల 22న కోడుమూరులో జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు నియోజకవర్గంలో ఉండే రజక వృత్తిదారులు, మేధావులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. రజక సంఘం పట్టణ అధ్యక్షులు రామన్న, రజక ఉద్యోగుల సంఘం నాయకులు సిద్ధప్ప, గోవిందప్ప, కిషోర్, ఎపి రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు సి.ఈరన్న, మహేష్, చిదానంద, సంఘం నాయకులు భీమలింగ, పెద్దతుంబలం మహేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గురుశేఖర్

సీజనల్ హాస్టల్ పేరుతో దోపిడీ

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప

ప్రజాశక్తి - ఆదోని

జిల్లావ్యాప్తంగా సీజనల్ హాస్టల్ పేరుతో రూ.లక్షల దోపిడీకి ఆజ్యం పోశారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు విమర్శించారు. శనివారం పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జిల్లాలో ఉన్న సీజనల్ హాస్టళ్లను సందర్శించామని తెలిపారు. హాస్టళ్లు ఏర్పాటు చేసి పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దాల్సింది పోయి విద్యార్థులు లేరనే నెపంతో మూసివేయడం దుర్మార్గమన్నారు. హాస్టల్‌కు రూ.70 వేల నుంచి రూ.లక్ష వరకు రాష్ట్ర ప్రభుత్వం మెయింటెనెన్స్ కోసం నిధులు పంపుతుంటే హాస్టల్ నిర్వహణ తూతూమంత్రంగానే ఉందని, 20 నుంచి 30 మంది విద్యార్థులను ఉదయం నుంచి సాయంత్రం 7 గంటల వరకు అక్కడ కూర్చోబెడుతూ అన్నం, సాంబార్ పెట్టి ఇంటికి పంపుతున్నారని తెలిపారు. కౌతాళంలో ఉన్న హాస్టల్‌లో విద్యార్థులను మధ్యాహ్నం ఇంటికి పంపించి మళ్లీ సాయంత్రానికి పిలుచుకొస్తున్నామని అక్కడ ఉన్న ట్యూటర్ చెప్పారని అన్నారు. ఎరికేరిలో ఉదయం, సాయంత్రం స్థానిక విద్యార్థులను స్కూల్ దగ్గరకు పిలవడం, స్టడీ కూర్చోబెట్టి పంపిస్తున్నారని తెలిపారు. జిల్లాలో పేరుకు మాత్రమే సీజనల్ హాస్టళ్లు ఉన్నాయన్నారు. వాటిని ఉపయోగించుకొని నిర్వాహకులు డబ్బులు సంపాదించుకుంటున్నారని విమర్శించారు. కలెక్టర్ స్పందించి అన్ని సీజనల్ హాస్టళ్లను సందర్శించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు శశిధర్, కార్యదర్శి గౌస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

'ఆర్‌టిసి బస్సులు పునఃప్రారంభించాలి'

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరు నుంచి ఎల్లార్తి, కౌతాళం, వయా ఉరుకుంద గ్రామాలకు ఆర్‌టిసి బస్సులను పునఃప్రారంభించాలని ముస్లిం, మైనారిటీ నాయకులు కోరారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ నిర్వహించారు. మైనార్టీ నాయకులు కెఎమ్‌డి.ఫరూక్, షాబీర్, ముల్లా, కలీముల్లా, నజీర్, నవాజ్, అమానుల్లా, ఇస్సాక్, బడేసాబ్, అబ్దుల్లా, ఫరీద్‌లు వినతిపత్రం అందజేశారు. ముస్లింల పవిత్ర పుణ్యక్షేత్రం ఎల్లార్తి, కౌతాళం గ్రామాలకు మళ్లీ బస్సులను పునఃప్రారంభించాలని కోరారు. అనంతరం ఆర్‌టిసి డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు.


ఎమ్మెల్యేకు వినతి పత్రం అందిస్తున్న మైనారిటీ నాయకులు

ప్రతి రైతుకూ సాగునీరందాలి : రైతులు

ప్రజాశక్తి - కోసిగి


పైపులైన్ పనులను పరిశీలిస్తున్న కోసిగి రైతులు

ప్రతి రైతుకూ సాగునీరందాలని, కోసిగి గ్రామ సమీపంలో ఉన్న పులికనుమ ప్రాజెక్టు నుంచి పైపులైను ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంత రైతులకు ఉపయోగంగా ఉండేందుకు మధ్యలో వాల్స్ ఏర్పాటు చేయాలని మాజీ జడ్‌పిటిసి, న్యాయవాది జక్కనగేని వెంకటేశ్వర్లు, రైతులు హోళగుంద కోసిగయ్య, ముకుంద కిష్టప్ప, నాగరాజు కోరారు. శనివారం వారు పైపులైన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రాజెక్టు నుంచి దాదాపు 5 కిలోమీటర్ల మేర రూ.7 కోట్లతో పైపులైన్ పనులు జరుగుతున్నాయని, 2 వేల ఎకరాలకు సాగునీరందుతుందని తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి 200 మీటర్లకు ఒక లీకేజ్ వాల్ ఏర్పాటు చేస్తే ప్రతి రైతుకూ ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పైపులైన్ పనులు పూర్తయితే ఆ ప్రాంత రైతులు వలసలు వెళ్లకుండా వచ్చే నీటితోనే రెండు కార్ల పంటలు పండించుకుంటారని తెలిపారు. కొంతవరకు వలసలను అరికట్టవచ్చన్నారు. అధికారులు, నాయకులు స్పందించి వాల్స్ ఏర్పాటు చేస్తే రైతులకు న్యాయం చేసినట్లు ఉంటుందన్నారు. రైతులు ఈరన్న, కోసిగయ్య, వెంకటేష్, బసవరాజు పాల్గొన్నారు.